# One Health Day program at AIIMS Bibinagar

## బీబీనగర్ ఎయిమ్స్ లో ఘనంగా వన్ హెల్త్ డే వేడుకలు
## మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్య పరిరక్షణలో సమిష్టి బాధ్యత అవసరం




బీబీనగర్, నవంబర్ 7 (తెలంగాణ చేతనం)

అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) బీబీనగర్‌లో వన్ హెల్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్యాల మధ్య పరస్పర సంబంధాన్ని ప్రధాన అంశంగా తీసుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. నవంబర్ 3 నుండి 7 వరకు జరిగిన వన్ హెల్త్ వారోత్సవంలో భాగంగా విద్యార్థుల్లో ప్రజారోగ్య అవగాహన పెంపొందించడానికి, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడానికి పోస్టర్ ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. "వన్ హెల్త్ – బ్రేకింగ్ డౌన్ సైలోస్: వన్ హెల్త్ అప్రోచ్ ఫర్ అవుట్‌బ్రేక్ మేనేజ్‌మెంట్ అండ్ కంట్రోల్" అనే 9అంశంపై 2వ సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జూనోటిక్ వ్యాధుల నియంత్రణ, ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణలో సమిష్టి కృషి అవసరాన్ని విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా స్పష్టంగా చూపించారు.

ఈ సందర్భంగా మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ రాహుల్ నారంగ్, డాక్టర్ లక్ష్మి జ్యోతి టీ, డాక్టర్ రుద్రేష్ ఎస్ ఎం, డాక్టర్ షాలమ్ నిఖాత్ షీరీన్, డాక్టర్ ఆర్ శ్యామల, డాక్టర్ రాజా ఎస్, డాక్టర్ సునీల్ కుమార్ చవాన్, డాక్టర్ రాహుల్ గార్గ్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ మరియు జూనియర్ రెసిడెంట్లు కూడా వేడుకలో ఉన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను అభినందించిన నిర్వాహకులు, ఉత్తమ ప్రదర్శనలు చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఎయిమ్స్ బీబీ నగర్ ప్రజారోగ్య అవగాహన పెంపొందించడంలో, విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో సరికొత్తగా ముందడుగు వేస్తుంది.

వార్త

08 Nov 2025 - Page 3

# నర్సుల నైపుణ్యం బలోపేతం చేయడమే లక్ష్యం

## ఎయిమ్స్!! ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగర్వాల్



**బీబీనగర్,నవంబర్ 7 ప్రభాతవార్త :** నర్సులు రోగుల పట్ల చూపే సానుభూతి, నిరంతర అభ్యాసం లాంటిదని, క్యాన్సర్ నివారణ, నిర్వహణలో నర్సుల నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎయిమ్స్!! ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్ అన్నారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఎయిమ్స్!! బీబీనగర్‌లో రేడియేషన్ అండ్ ఆంకాలజీ విభాగం, నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ నిర్వహణలో నర్సుల నైపుణ్యాల వృద్ధి అనే అంశంపై సిఎన్ఈ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమితా అగర్వాల్ మాట్లాడుతూ నర్సులు రోగుల పట్ల చూపే సానుభూతి, నిరంతర అభ్యాసంలాంటిదని, నర్సులు క్యాన్సర్ రోగుల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. నర్సింగ్ ఆధారిత క్యాన్సర్ సంరక్షణ సేవలను మరింత విస్తరించాలని సూచించారు. సిఎన్ కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ ప్రొఫెసర్ నితిన్ జాన్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, ఇండోఅమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, ఎంజెఎన్ జె ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్, ఈఎస్ఐసి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సనత్ నగర్‌తో పాటు ఎయిమ్స్!! బీబీనగర్ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

epaper.eenadu.net

# ఎయిమ్స్‌లో వన్ హెల్త్ డే

**బీబీనగర్, న్యూస్‌టుడే:** అంతర్జాతీయ ప్రచారమైన వన్ హెల్త్ డే కార్యక్రమాన్ని బీబీనగర్ ఎయిమ్స్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అవుట్ బ్రేక్ మేనేజ్‌మెంట్ అండ్ కంట్రోల్ కోసం వన్ హెల్త్ అప్రోచ్ అంశంపై విద్యార్థులకు ఈ-పోస్టర్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జూనోటిక్ వ్యాధులను నివారించడం, ఆహార భద్రతను నిర్ధారించడం, పర్యావరణాన్ని రక్షించడం వంటి అంశాల ప్రాధాన్యం వివరించారు. మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ రాహుల్ నారంగ్, డాక్టర్ లక్ష్మీజ్యోతి, డాక్టర్ రుద్రేశ్, డాక్టర్ షలామ్ నిఖాత్ షరీన్, డాక్టర్ శ్యామల, డాక్టర్ రాజా, డాక్టర్ సునీల్‌కుమార్‌చవాన్, డాక్టర్ రాహుల్ గార్గ్, సీనియర్, జూనియర్ రెసిడెంట్లు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన వారిని ప్రశంసిస్తూ బహుమతులు అందజేశారు.



వన్ హెల్త్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శన

Date : 08/11/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01